# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 21 మే 2025 | ■ 8 పేజీలు


## తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావును కలిసిన ఖానాపూర్ ఎమ్మెల్యే



తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె రామకృష్ణారావును ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర సచివాలయంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావును ఎమ్మెల్యే కలిసి శాలువాతో సత్కరించారు.

8





- భూభారతి చట్టం ప్రజలకు అంకితం
- పేద ప్రజలకు అండగా భూ భారతి చట్టం
- భూ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు
- భూభారతి చట్టం దేశానికే ఆదర్శం
- ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు
- మేధావులతో విస్తృతంగా చర్చించిన తర్వాతనే భూభారతిని తీసుకువచ్చాం..
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు..
- భూ భారతిని చిత్తశుద్ధితో అమలు చేయాలి
- అధికారులు తప్పుచేస్తే వదిలే సమస్యే లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





6లో

# భూభారతితో మీ భూములు భద్రం

■ ప్రభాత సమాచారం, మంచిర్యాల

రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 ప్రజలకు అంకితం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం భూభారతి చట్టంలో భాగంగా పైలట్ మండలంగా ఎంపిక చేసిన మంచిర్యాల జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వివేకానందలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజల అవసరాలను తీర్చి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల అభిప్రాయం మేరకు దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాలలో అధికారులు భూ సమస్యల పరిష్కారం పై అధ్యయనం చేసి, రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం అయిన తర్వాత ప్రజల అభిప్రాయం సేకరించి, చట్టంలోని చిన్నచిన్న తప్పులను సవరించి ఏప్రిల్ 14వ తేదీ రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి రోజున ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం భూభారత్ చట్టాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతలో రాష్ట్రంలోని 4 జిల్లాలలో 4 మండలాలను పైలట్ మండలాలుగా ఎంపిక చేసి, తదుపరి మిగిలిన 28 జిల్లాలలో పైలట్ మండలాలుగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



4

# ఆక్రమణల తొలగింపు

- ప్రధాన చౌక్‌లలో ఆమ్రణ తొలగింపు ■ అధికారులతో వ్యాపారుల వాగ్వాదం.
- తొలగింపులు పరిశీలించిన ఎస్పీ, ఆర్డీవో ■ ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపు
- మళ్లీ ఏర్పాటు చేస్తే చర్యలు ■ ట్రాఫిక్ సమస్యకు చెక్.. హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రధానచౌక్‌లలో దశాబ్దకాలంగా ఉన్న ట్రాఫిక్ సమస్య ఎట్టకేలకు తొలగింది. అంబేడ్కర్‌చౌక్, గాంధీచౌక్, దేవిచంద్‌చౌక్, శివాజీచౌక్‌లోని ఫుట్‌పాత్‌లలు, డివైడర్లు, రోడ్లను ఆనుకుని ఉన్న ఆక్రమణలను అధికారులు మంగళవారం తొలగించారు. ఇది వరకే వారికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించిన అధికారులు ప్రధాన చౌక్‌ల నుంచి వెళ్లిపోవాలంటూ పలుమార్లు నోటీసులు సైతం జారీచేశారు. అయినా వారు స్పందించ కుండా అక్కడే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో కలెక్టర్ రాజర్షి షా ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పొక్లెయిన్ల సాయంతో ఆక్రమణలన్నీ తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. చర్యలపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుంది.

## భైంసా పట్టణంలో తిరంగా ర్యాలీ

ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించిన భారత జవాన్లు, త్రివిధ దళాల ధైర్యసాహసాలను స్మరించుకుంటూ భైంసాలో మంగళవారం రాజకీయలు, కుల మతాలకు అతీతంగా చేపట్టిన తిరంగా యాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. లక్ష్మీ వెంకటేశ్వ రాలయంలో ఎమ్మెల్యే రామరావ్ పటేల్‌తో పాటు పలువురు పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ జాతీయ జెండా పట్టుకొని ర్యాలీలో పాల్గొనడంతో పట్టణం త్రివర్ణమ యమైంది.

5



# టైగర్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తాం

8



- సమన్వయంతో సమగ్ర దర్యాప్తు
- పులి చర్మం, గోర్లు, దవడలు స్వాధీనం
- మహారాష్ట్ర, చత్తీస్‌గడ్ రాష్ట్రాల స్మగ్లర్లతో సబంధాలున్నాయన్న కోణంలో విచారణ
- పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తాం
- ఎఫ్ఏపీటీ శాంతారామ్

పులుల కదలికలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసేందుకు ప్రత్యేకంగా సెల్ ఏర్పాటు చేస్తామని ఎఫ్ఏపీటీ శాంతారామ్ అన్నారు. వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చి ఏడు ఏళ్ల ఆడ పులిని హతమార్చిన విషయం తెలిసిందే. మంగళవారం కాగజ్‌నగర్ ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంలో జిల్లా ఆటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. జిల్లాలోని ఈనెల 17న పెంచికల్‌పెట్ మండలం ఎల్లూరు అటవీ ప్రాం తంలో ఆడపులి కళేబరం అవశేషాలు స్వాధీ నం చేసుకున్నట్లు వివరించారు.



## ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను
# పకడ్బందీగా నిర్వహించాలి

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల, మే 20 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఈ నెల 22 నుండి 28వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యలతో కలిసి పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయితీ, రోడ్డు రవాణా సంస్థ అధికారులతో అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఈ నెల 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు ప్రతి రోజు (ఆదివారం కూడా) ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం పరీక్షకు 8 నుండి, మధ్యాహ్నం పరీక్షకు 1.30 నుండి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 11 పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ విద్యా సంస్థలలో, 5 పరీక్షా కేంద్రాలు ప్రైవేట్ విద్యా సంస్థలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రథమ సంవత్సరం జనరల్ పరీక్షకు 3 వేల 222 మంది, ఒకేషనల్ పరీక్షకు 296 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ పరీక్షకు 1 వేయి 740 మంది, ఒకేషనల్ పరీక్షకు 235 మంది మొత్తం 5 వేల 514 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, సీనియర్ ప్రిన్సిపల్, సీనియర్ లెక్చరర్ ఆధ్వర్యంలో జిల్లా పరీక్ష కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, 1 ఫ్లయింగ్ స్క్వాడ్, 1 సిట్టింగ్ స్క్వాడ్, మంచిర్యాల పరిధిలోని పరీక్షా కేంద్రాలకు 2 కస్టోడియన్లను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144, 163 సెక్షన్లు అమలు చేయాలని, పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. తపాల శాఖ ఆధ్వర్యంలో ప్రశ్న, జవాబు పత్రాల తరలింపులో పోలీసు శాఖ సమన్వయంతో జాగ్రత్త వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సరిపడే ఫర్నిచర్, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలని, పరీక్ష సమయానికి అనుగుణంగా విద్యార్థుల కొరకు బస్సులు నడిపించాలని అధికారులకు సూచించారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలన్నారు.




## ముధోల్ తహసీల్దార్‌గా శ్రీలత

**ముథోల్, మే 20 (ప్రభాత సమాచారం)**
ముథోల్ తహసీల్దార్‌గా శ్రీలత మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ శ్రీకాంత్ నర్సాపూర్‌కు బదిలీపై వెళ్లారు. దీంతో ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో పనిచేసిన తహశీల్దార్ శ్రీలతను నిర్మల్ జిల్లాకు కేటాయించారు. బదిలీల్లో భాగంగా ముధోల్‌కు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ శ్రీలతకు ముధోల్ ఆర్ఐ నారాయణరావు పటేల్, ఆర్ఐ2 సరస్వతి, మండల సర్వేయర్ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ, వీఆర్ఏలు, కార్యాలయం సిబ్బంది పూల బోకెతో స్వాగతం పలికారు. ముధోల్ మండలంలోని నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు.

## మహిళను కాపాడిన పోలీసులు

**ముథోల్, మే 20 (ప్రభాత సమాచారం)**
బాసర మండల కేంద్రంలో గోదావరి నదిపై ఉన్న వంతెన పైనుండి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడుతున్న మహిళను బాసర పోలీసులు మంగళవారం కాపాడారు. ముదురు మండల కేంద్రనికి చెందిన లక్ష్మీ అనే మహిళ కుటుంబ సభ్యులతో గొడవపడి మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా బాసర గోదావరి వద్ద ఒంటరిగా ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కానిస్టేబుల్ మోహన్ సింగ్ మహిళతో మాట్లాడి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఆరోగ్య శిబిరం



**ఖానాపూర్, మే 20 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మండలం డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పెంబి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఈ శిబిరం నిర్వహించారు. ఇటీవల స్థానికులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి శిబిరం నిర్వహించాలని కోరిన మేరకు డిఎంఅండ్‌హెచ్ఓ ఆదేశాల మేరకు ఈ ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది వేణుగోపాల్, ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ అఖిల్, అప్సర్ ఖాన్, యంగ్ స్టార్ యూత్ అధ్యక్షులు షేక్ షకీల్, పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో సింగరేణి కార్మికుల నిరసన




**మందమర్రి, మే 20 (ప్రభాత సమాచారం)**
మందమర్రి ఏరియాలోని కేకే -5 గనిపై గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మందమర్రి ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సాలెంద్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో జాక్ సంఘాలు నాయకులు పాల్గొన్నాయి. నలభై నాలుగు చట్టాలను నాలుగు కోడ్ లుగా చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 20 న జరగాల్సిన సమ్మె కొన్ని అనివార్య కారణాల వలన జూలై 9 వ తేదీన ఖరారైంది. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రైవేట్ సంస్థలకు బొగ్గు గనులు కేటాయింపు, చట్టాల కుదింపు విషయంలో నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి కార్మికులు జేఏసీ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు రామ్ శెట్టి నరేందర్, సీఐటీయు వెంకటస్వామి, ఎఐటీయుసీ బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ లాల్, ఉదరి శ్రీకాంత్, గుమ్మడి సంపత్, చంద్ర శేఖర్, కొండయ్యా, రాజేందర్ జాక్ నాయకులు పాల్గొన్నారు.




## అక్రమ కేసులు కాదు..
# ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**జన్నారం, మే 20 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ భూక్యా జాన్సన్ నాయక్‌పై అక్రమ కేసులు పెట్టడంపై సరికాదని, ముందుగా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ జన్నారం మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడిచినా ఎన్నికల హామీలు అమలు చేయడం లేదన్నారు. 17 నెలల క్రితం జరిగిన ఘటనలో జాన్సన్ నాయక్‌పై ఇప్పుడు కేసు నమోదు చేయడం కక్ష్య సాధింపు చర్యగా ఆయన అభివర్ణించారు. అమలు కాని హామీలు ఇచ్చిన అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల హామీలు మరిచిపోయి ప్రజల కోసం పోరాడుతున్న వారిపై కేసులు నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో జరిగిన ఘటనను ఇప్పుడు 17నెలల గడిచిన తరువాత కేసు నమోదు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం శోచనీయమన్నారు. జాన్సన్ నాయక్‌పై పెట్టిన కేసుపై ఉన్న శ్రద్ధ ప్రజలకు ఇచ్చిన హామీలపై పెడితే బాగుంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ వైస్ ఎంపీపీ వినయ్ కుమార్, మండల మాజీ అధ్యక్షులు భరత్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గంగాధర్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ము న్వర్ అలీ ఖాన్, నాయకులు ఫజల్ ఖాన్, నరసింహులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఒకరి మృతి

**ముథోల్, మే 20 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సుంకిలి గ్రామానికి చెందిన ముత్యం (40) విద్యుత్ షాక్ తో మంగళవారం మృతి చెందినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. గ్రామంలో ఇస్త్రీ షాపు నడిపిస్తున్న ముత్యం దుస్తులను ఇస్త్రీ చేసే సమయంలో షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## అభ్యాసన సామర్థ్యాల పెంపునకే ఉపాధ్యాయులకు శిక్షణ



**జన్నారం, మే 20 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచడానికే ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కోర్సు డైరెక్టర్ ఎంఈఓ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జన్నారంలోని బాలికల జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలని మరింత మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని, జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పిట్టల రాజారావు జాజాల శ్రీనివాస్ సాత్పడి నరసయ్య శెట్టిపల్లి వామన్ కుమార్ కస్తూరి శ్రీకాంత్ శ్రీధర్ సీమల శ్రీనివాస్ ఉపాధ్యాయులకి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులందరూ అన్ని అంశాలను విపులంగా నేర్చుకొని రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులందరూ చక్కగా చదివేటట్లుగా రాసేటట్లుగా చేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 9:30కు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటలకు ముగుస్తుంది. శిక్షణ పొందే ఉపాధ్యాయులు తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు.



## తాగునీటి కోసం రోడ్డు ఎక్కిన కాలనీవాసులు


### తాగునీటిని పునరుద్ధరించిన అధికారులు

**ఇచ్చోడ, మే 20 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీవాసులు తాగునీటి కోసం మంగళవారం రోడ్డు ఎక్కారు. ఎన్నో రోజుల నుంచి ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని పలుమార్లు పంచాయతీ కార్యాలయం వెళ్లి సమస్య చెప్పినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని ఆగ్రహించిన మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపైన బైటాయించారు. తమ త్రాగునీటి సమస్య తీస్తేనే తాము ఇక్కడి నుంచి వెళ్తామని కూర్చోవడంతో విషయం తెలుసుకున్న ఎంపీడీవో లక్ష్మణ్ వెంటనే స్పందించి సాయంత్రంలోగా మీ నీటి సమస్యలు పరిష్కరిస్తామని వారికి నచ్చచెప్పి రోడ్డు పైన బైఠాయించిన మహిళలను అక్కడి నుంచి పంపించారు. తక్షణమే స్పందించిన ఎంపీడీవో సమస్యను గుర్తించి బాగు చేయించారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఇచ్చోడ, మే 20 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన నందినికి మజూరైన 43వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రితంరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**నిర్మల్, మే 20 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సివిల్ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి మోహన్ సింగ్ తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను వందమందికి ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో ఈనెల 24 దరఖాస్తు చేసుకుంటే వచ్చేనెల 6న పరీక్ష నిర్వహించి మెరిట్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.



# ఇటిక్యాల పెద్ద చెరువు కబ్జాపై.. కదిలిన అధికార యంత్రాంగం

**లక్షెట్టిపేట, మే 20 (ప్రభాత సమాచారం)**

మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల పెద్ద చెరువు కబ్జాలకు గురవుతుందని అధికార యంత్రాంగం కదిలింది. గత వారం 10 రోజుల్లో ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ధారణ కోసం ఇరిగేషన్ శాఖను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అప్రమత్తం చేసి, ఆదేశాలివ్వడంతో మంగళవారం చెరువు హద్దుల నిర్ధారణ పనులు ప్రారంభం అయ్యాయి. ఇరిగేషన్ ఏఈ ప్రణీత్ తెలిపిన వివరాల ప్రకారం... ఎఫ్టీఎల్ భౌతిక పెగ్ మార్కింగ్ పనులు చేపట్టి ప్రస్తుతం ఆయా హద్దులను నిర్ధారిస్తున్నామన్నారు. డీజీపీఎస్ విధానంలో కో-ఆర్డినేట్స్ ద్వారా హద్దులు గుర్తిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ శాఖ నుంచి సర్వేయర్ ద్వారా మ్యాప్ పూర్తి వివరాలు రాగానే ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ హద్దులను వారం రోజుల్లో శాశ్వతంగా ఏర్పాటు చేసేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. ట్రెంచ్ తో పాటు ఎఫ్‌టీఎల్ శాశ్వత పిల్లర్స్‌ను ఏర్పాటు చేసి భవిష్యత్‌లో చెరువు ఆక్రమణకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఎఫ్‌టీఎల్ నుంచి 9 మీటర్ల దూరం వరకు బఫర్ జోన్‌గా నిర్ధారించనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని వెల్లడించారు.



**మాట నిలబెట్టుకున్న కలెక్టర్...**

ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను 10 రోజుల్లో పనులు ప్రారంభించాలని గత బుధవారం కలెక్టర్ ఆదేశాలివ్వడంతో అధికార యంత్రాంగం హుటాహుటిన ఇటిక్యాల పెద్ద చెరువు పై ఫోకస్ పెట్టింది. ఒకవైపు మత్స్యకారులు, చెరువు పరిరక్షణ కమిటీ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇవ్వడంతో ఇరిగేషన్ అధికారులపై ఒత్తిడి పెరిగింది. నిజానికి, గతంలో కొందరు ఇరిగేషన్ అధికారులు చేసిన పొరపాట్లు నేటి పరిస్థితికి కారణమైనట్టు సమాచారం. ఏది ఏమైనప్పటికీ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక శ్రద్ధతో ఎఫ్‌టీఎల్ పనులు ప్రారంభమై మరో వారంలో శాశ్వత పరిష్కారం దిశగా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కసరత్తు చేస్తుండటం అభినందనీయమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ నిర్ధారణ పనుల్లో తహసీల్దార్ దిలీప్ కుమార్, ఇరిగేషన్ డీ ఈ కుమార్, ఏఈ ప్రణీత్, ఆర్ఐ స్వర్ణలత, సర్వేయర్స్ సైదులు, దినేష్, వర్క్ ఇన్స్పెక్టర్స్ కిషన్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## నూతన బదిలీ విధానంపై నల్ల బ్యాడ్జీలతో నిరసన




**బెల్లంపల్లి, మే 20 (ప్రభాత సమాచారం)**

సింగరేణి యాజమాన్యం కార్మికులను బదిలీలు చేసే విధానంలో నూతన పద్ధతులను వ్యతిరేకిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం శాంతిఖనిలో నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు, నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గని ఆవరణలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిట్ట సూర్యనారాయణ మాట్లాడారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో నిమగ్నమై పనిచేస్తున్న కార్మికులను కొత్త బదిలీ విధానం కకా వికలం చేస్తుందన్నారు. ప్రశాంతంగా ఉన్న సింగరేణిలో యాజమాన్యం బదిలీల పేరిట కొత్త విధానాలతో చిచ్చు రేపుతున్నదని విమర్శించారు. మూడు సంవత్సరాల వరకు కార్మికులు ఒకే చోట పని చేయాలనే విధానం సరికాదన్నారు. బదిలీ లేకుండా మూడు సంవత్సరాల వరకు ఒకే చోట ఉండాలనే నియమం కార్మికుల స్వేచ్ఛను దెబ్బ తీసినట్లేనని పేర్కొన్నారు. బదిలీలు, కార్మికుల అవసరాలు, ఇష్టాఇష్టాలకు లోబడి ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ ఏరియా సెక్రెటరీ కుక్కల ఓదెలు, నాయకులు కస్తూరి కనకయ్య, దేవ రమేష్, అనిల్ కుమార్, సదయ్య, రవికుమార్, వీరమల్లు, శ్యామ్, మాధవరెడ్డి, కుదిరె తిరుపతి, బత్తుల మొగిలి, సుమన్, వెంకటేష్, రవి ప్రసాద్ పాల్గొన్నారు.



## నూతన బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

**బెల్లంపల్లి, మే 20 (ప్రభాత సమాచారం)**

సింగరేణి యాజమాన్యం విడుదల చేసిఐన నూతన బదిలీ విధానాన్ని నిరసిస్తూ ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ శ్రీబిజనక్ ప్రసాద్ ఆదేశానుసారం సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యం తీసుకువచ్చిన నూతన బదిలీ విధానాన్ని నిరసిస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం రోజు మందమరి ఏరియాలోని కాసిపేట 1 ఇంక్లైన్ గని పై కార్మికులతో కలసి నల్ల బ్యాడ్జిలనుధరించి నిరసన వ్యక్తంచేస్తూ మేనేజర్ భూశంకరయ్యకి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య మాట్లాడుతూ కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తీసుకువచ్చిన కొత్త బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఐఎన్‌టి యుసి డిమాండ్ చేస్తున్నదనీ,సింగరేణి మేనేజ్మెంట్ ఇటీవల విడుదల చేసిన బదిలీ నిబంధనల సర్క్యులర్ నంబర్ 811 పూర్తిగా కార్మికుల అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉన్నదనీ అన్నారు. ఉద్యోగ జీవితంలో కేవలం రెండు సార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్‌కు అవకాశం ఇవ్వడం,పర్మనెంట్ ఉద్యోగి బదిలీ కోసం కనీసం 3 సంవత్సరాల సేవ అవసరమన్న నిబంధన,కీలక పోస్టుల్లో ఇప్పటికే పని చేసిన ఉద్యోగులను మళ్లీ నియమించరాదన్న నిబంధన, మ్యూచువల్ ట్రాన్స్ఫర్‌కు 10 సంవత్సరాల లోపు సంబంధిత ఏరియాలో పని చేసిన అనుభవం ఉండకూడదన్న నిబంధనలు ఇవన్నీ సింగరేణి చరిత్రలో ఎన్నడూ ఇటువంటి సర్క్యులర్ లేదని, ఈ విధానాలు ఉద్యోగులల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని,కుటుంబ జీవితం, ఉద్యోగ భద్రతపై ప్రతికూల ప్రభావం చూపుతూ సంస్థ ఉత్పత్తి పై కూడా ప్రభావం చూపే అవకాశమున్నందున కార్మికుల మనోభావాలను గౌరవించకుండా,గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలతో సంప్రదించకుండా తీసుకొచ్చిన ఈ సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ బన్న లక్ష్మన్ దాస్,ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ పిట్ సెక్రెటరీ శనిగారపు రవీందర్,సోగల కన్నయ్య, కనుకుంట్ల దినేష్,సంపత్,ఏ శ్రీకాంత్, రాజ్ కుమార్, శ్రీకాంత్, అలీ, రోహిత్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి గిరిజన ఆదివాసీలపై ప్రేమ ఉంటే

# మంత్రిత్వ శాఖను ఆదివాసీలకు ఇవ్వాలి

### ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి




**ఆసిఫాబాద్, మే 20 (ప్రభాత సమాచారం)**

సీఎం రేవంత్ రెడ్డికి గిరిజన ఆదీవాసీలపై ప్రేమ ఉంటే వారి మంత్రిత్వ శాఖను గిరిజన ఆదివాసీలకు ఎందుకు ఇవ్వడం లేదు అని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడు తున్నారు. సీఎం చెబుతున్న 24 గంటల కరెంటు వట్టి బోగస్‌గా మారింది. గ్రామాల్లోకి వెళితే కరెంటు పరిస్థితి ఎలా ఉందో తెలుస్తుంది. రుణ మాఫీ సరిగ్గా జరగలేదు. రైతు భరోసా ఇంకా పూర్తి చేయలేదు. ఇందిరమ్మ ఇండ్లు ఎవరికి ఇస్తున్నారు. తులం బంగారం ఏమైంది? పెన్షన్లను పెంచుతామని ఎందుకు పెంచలేదు? కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ ఎందుకు బంద్ చేశారు? అని కోవ లక్ష్మి నిలదీశారు. అన్ని వర్గాలను మోసం చేశారు. అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజలే ముందుకు వచ్చి రేవంత్ రెడ్డిని తిడుతున్నారు. ఇంద్రవెల్లిలో 1981లో ఆదివాసీలను పొట్టన పెట్టుకుంది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే. గిరిజన, ఆదివాసీలకు ఏదైనా మేలు జరిగింది అంటే అది కేసీఆర్ ప్రభుత్వంలోనే. కొమురం భీం పేరిట జిల్లాను ఏర్పాటు చేసింది కేసీఆరే. బంజారా భవన్, ఆదివాసీ భవన్‌లను కేసీఆర్ హయాంలోనే నిర్మించాం. ఆదివాసీ, గిరిజన సంస్కృతికి ఆదరణ కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది కేసీఆర్ ప్రభుత్వమే. సీఎం లేని పోని మాటలు మాట్లాడితే గిరిజన ఆదివాసీలు నమ్మే పరిస్థితి లేదు. గిరి వికాసం పేరును మార్చి తానే ఏదో చేశానని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారు. కేసీఆర్ హయాంలో గిరిజన ఆదివాసీలకు ఇచ్చిన పట్టాలనే రేవంత్ రెడ్డి ఇస్తున్నారు. చేతనైతే కొత్తగా ఇవ్వండి. ఆదివాసీ గూడేలు, గిరిజన తండాల్లో రోడ్లు పాడైతే బాగు చేసే పరిస్థితి లేదు. సీఎం అబద్ధపు మాటలు మానుకోవాన్నారు.



## ఎమ్మెల్సీ విజయశాంతిని కలిసిన డీసీసీ అధ్యక్షులు

**నిర్మల్, మే 20 (ప్రభాత సమాచారం)**

ఎమ్మెల్సీ విజయశాంతిని హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లాలో పార్టీ బలోపేతానికి పని చేయాలన్నారు.

## దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు




**బెల్లంపల్లి, మే 20 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26 దోస్త్ అడ్మిషన్లకు గాను స్వచ్ఛంద హెల్ప్ లైన్ సెంటర్‌ను మంగళవారం ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, దోస్త్ హెల్ప్లైన్ సెంటర్ కోఆర్డినేటర్ వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి తెలిపారు. దోస్త్ ద్వారా డిగ్రీకి దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఆన్లైన్ అప్లికేషన్లో దొరలే తప్పులను సవరించుకునేందుకుగాను మరియు ఇతర సందేహాలను నివృత్తి చేసుకునేందుకుగాను ఈ దోస్త్ స్వచ్ఛంద సహాయ కేంద్రం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. దోస్త్ అప్లికేషన్ ప్రక్రియలో వెరిఫికేషన్ పడినట్లయితే విద్యార్థులు ఈ స్వచ్ఛంద సహాయ కేంద్రంలో కేంద్రాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించుకోవచ్చని వివరించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ వాలంటరీ హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటుకు కృషిచేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ రాజేందర్ సింగ్, డాక్టర్ బాల భాస్కర్‌లకు ఈ సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్ మరియు దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ అధ్యాఅధ్యాపక బృందం ధన్యవా దాలు తెలియజేశారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరబోయే విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు సంబంధిత ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్య ను అందించడం జరుగుతుందనే ఈ విషయాన్ని గమనించి ఈ డిగ్రీ అడ్మిషన్ల సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వివరాలకు దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి 99480 75400. టెక్నికల్ అసిస్టెంట్ పులి సుమన్ 995904 7908. ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ 99592 69975. నెంబర్లలో సంప్రదించగలరని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మామడ, మే 20 (ప్రభాత సమాచారం)**

మామడ మండలం పొన్కల్, నల్దుర్తి గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ బాలయ్య తెలిపారు. మోటార్ల లైన్ మరమ్మతు, చెట్ల కొమ్మలను తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. 8 నుంచి మధ్యాహ్నం12గంటలవరకు అంతరాయం ఉంటుందన్నారు.

# ఫుట్‌పాత్‌పై ఆక్రమణల తొలగింపు

**అధికారులతో చిరు వ్యాపారుల వాగ్వాదం.. స్వల్ప ఉద్రిక్తత**
**తొలగింపులు పరిశీలించిన ఎస్పీ అఖిల్, ఆర్డీవో**
**ట్రాఫిక్ సమస్యకు చెక్.. హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**
**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, మే 20 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని రహదారులపై, ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణల తొలగింపు లో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. ఎన్నో ఏళ్లుగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు భారీ పోలీసు బందోబస్తు మధ్య ము న్సిపల్ సిబ్బంది మంగళవారం ఆక్రమణలను తొలగించారు. పట్టణంలోని గాంధీ చౌక్ అంబేద్కర్ చౌక్, శివాజీ చౌక్‌తో పాటు ప్రధాన రోడ్లపై తోపుడుబండ్లు, ఫుట్‌పాత్‌ల పై వ్యాపారస్తులు తమ సామాగ్రిని ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేయడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. వ్యాపారస్తులతో సుమారు 200 తోపుడు బండ్ల వ్యాపారస్తులతో పలుమార్లు సమావే శం నిర్వహించి వారికి ప్రత్యామ్నాయంగా గణేష్ టాకీస్ ఖాళీ స్థలాన్ని కేటా యించి, రోడ్లపై ఉన్న తోపుడు బండ్లను తొలగించారు. ఈ క్రమంలో వీధి వ్యాపారులు తమ ఉపాధి



కోల్పోతున్నామని మున్సిపల్ అధికారులతో వాగ్వాదానికి దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఎన్నోఏళ్లుగా ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆక్రమణల తొలగిం పు ప్రక్రియను ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్డీఓ వినోద్ కుమార్ పరిశీలించారు. డీఎస్పీ జీవ న్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు దగ్గరుం డి సిబ్బందితో ఆక్రమణలను తొలగించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆదిలాబాద్ లోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే పాయల్ శంకర్ నిలబెట్టుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ప్రధాన రోడ్ల రోడ్లపై ఉన్న తోపుడు బండ్లను తొలగించడంతో ప్రజల వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే పరిష్కరించలేని ట్రాఫిక్ సమస్య ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరిష్కరించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత పట్టణంలో ట్రాఫిక్ సమస్యను అధికారులతో కలిసి పాయిల్ శంకర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. దీంతో అధికారులతో పలుమార్లు చర్చించి ప్రజల కు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడంలో ఎమ్మెల్యే సక్సెస్ అయ్యారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభం




**బెజ్జూర్, మే 20 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో మంగళవారం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు మండల విద్యాధికారిని సునీత తెలిపారు. చదవడం, రాయటం, వినటం మాట్లాడటం భాష నైపుణ్యాలను చతుర్విధ ప్రక్రియ లైన గణిత సామర్థ్యాలు ప్రాథమిక విద్య స్థాయిలో పిల్లల్లో పెంపొందిన దానికి ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ప్రత్యేకంగా ఈ శిక్షణ కార్యక్రమంలో పట్టణం లేఖనం వంటి సామర్థ్యాలను ముఖ్య ఉద్దేశంగా నిర్ణయించడం జరిగిందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో కాకుండా వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. విద్య సంవత్సరం మధ్యలో అయితే పిల్లలకు విద్యాబోధన ఆటంకం కలుగుతుందని, సెలవు రోజుల్లో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ భువనేశ్వర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాగు ఒడ్డున గుర్తుతెలియని మృతదేహం

**కాసిపేట, మే 20 (ప్రభాత సమాచారం)**

కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గోండు గూడెం వాగు ఒడ్డున గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం పోలీసులు గుర్తించారు. కాసిపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మామిడి గూడ గ్రామపంచాయతీ కార్యదర్శి బిరుదుల శ్వేతకీ పెద్దనపల్లి గ్రామానికి చెందిన చేండే నవీన్ గోండుగూడ శివారులోని వాగు ఒడ్డున గుర్తుతెలియని మృతదేహం ఉందని ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఆమె సమాచారం ఇచ్చారు. ఇలా గుర్తు తెలియని వ్యక్తి చనిపోయిన విషయం తెలుగులోకి వచ్చింది. ఈ మేరకు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి అస్తిపంజరం బయటికి తేలింది. చనిపోయిన వ్యక్తి బ్లూ కలర్ షర్టు, బ్లూ కలర్ ప్యాంటు ధరించాడు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు నెల రోజుల క్రితం చనిపోయినట్లుగా భావిస్తున్నారు. మృతుడి వయసు(40) సంవత్సరాలు ఉంటుంది. ఓసీపీ మట్టి కుప్ప పైనుండి ప్రమాదవశాత్తు జారిపడటం వల్ల గానీ, ఇతర కారణాల వల్ల చనిపోయి ఉండోచ్చని భావిస్తున్నారు. మృతుడి కుడి కాలులో అమర్చిన ప్లేట్స్, చేతికి బోన్ ఫ్రాక్చర్‌తో వేసిన ప్లేట్స్ బయటపడ్డాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**బెల్లంపల్లి, మే 20 (ప్రభాత సమాచారం)**



భాజపా శ్రేణుల ఆధ్వర్యంలోబిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం ను మంగళవారం బెల్లంపల్లి మండలంలోని సోమగూడెం చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం సోమగూడెంలో కాంగ్రెస్ నాయకులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటం దగ్ధం చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. భాజపా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి అనంతరం ప్రధాని చిత్ర పటాన్ని దహనం చేసిన వారి మీద చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఏసిపి కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, భాజపా జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోడి రమేష్, భాజపా జిల్లా అధికార ప్రతినిధి కృష్ణదేవరాయలు,రాష్ట్ర జిల్లా పదాధికారులు సీనియర్ నాయకులు, నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

**ఖానాపూర్, మే 20 (ప్రభాత సమాచారం)**

తండ్రి నిర్లక్ష్యంతో 28 రోజుల చంటి పాప ఊపిరాడక మృతి చెందిన ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో చోటు చేసుకుంది. ఖానాపూర్ సీఐ సిహెచ్ అజయ్ తెలిపిన వివరాల ప్రకారం... ఖానాపూర్ పట్టణానికి చెందిన సుభాష్ నగర్ కాలనీలో అలకుంట శేఖర్ తన భార్య సుజాత మంగళవారం ఉదయం వారి చంటి పాపను పక్కన పడుకోబెట్టుకుని ఉండగా, ఉదయం సుమారు 5 గంటల ప్రాంతంలో భర్త శేఖర్ ఆమె పక్కన నిర్లక్ష్యంగా పడుకోవడంతో పసికందు అయిన 28 రోజుల చంటి పాప వారి బరువుకు ఊపిరాడక మృతి చెందిందని ఎస్సై తెలిపారు. ఆలకుంట సుజాత తల్లి అల్లెపు రాజమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.

## నేడు జొన్నలు కొనుగోళ్లు నిలిపివేత

**ఆదిలాబాద్, మే 20 (ప్రభాత సమాచారం)**

వర్ష సూచన నేపథ్యంలో బేల సబ్ మార్కెట్ యార్డ్‌లో ఈనెల 21న జొన్నల కొనుగోలు తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 22 గురువారం నుంచి జొన్నలు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా మార్కెట్ గేటు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు మాత్రమే గేటు ఓపెన్ చేసి ఉంటుందన్నారు. ఆ తర్వాత వచ్చిన బండ్లను లోపలికి అనుమతించమని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని సూచించారు.

## ఖానాపూర్ నుంచి హైదరాబాద్‌కు బస్సు సర్వీస్

**ఖానాపూర్, మే 20 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ నుంచి కొన్ని సంవత్సరాలుగా తెల్లవారుజామున హైదరాబాద్ కు నిర్మల్ డిపో నుంచి బస్సు సర్వీసు ఉండగా రద్దు చేశారు. దీంతో ఖానాపూర్, కడం, పెంబి, దస్తురాబాద్ మండలాల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమయభారం ఆర్థిక భారం కలిగి నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ బస్ సర్వీసు పునరుద్ధరించాలని పలుమార్లు విన్నతులు సమర్పించారు. మెట్‌పల్లి డిపో నుంచి ప్రారంభించారు.

# భైంసాలో తిరంగా ర్యాలీ

## భారీ సంఖ్యలో తరలివచ్చిన జనం

## యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, మే 20 (ప్రభాత సమాచారం)**
ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించిన భారత జవాన్లు, త్రివిధ ద ళాల ధైర్య సాహసాలను స్మరించుకుంటూ భైంసాలో మంగళవారం రాజకీయలు, కుల మతాలకు అతీతంగా చేపట్టిన తిరంగా యా త్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వరాలయంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్‌తో పాటు పలువురు పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. ఆలయం నుంచి ప్రారం భమైన ర్యాలీ బస్టాండ్ సమీపంలోని అంబే ద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ప్రతి ఒక్కరూ జాతీయ జెండా పట్టుకొని ర్యాలీలో పాల్గొనడంతో ప్రధాన రహదారి త్రివర్ణమ యమైంది. ర్యాలీలో చిన్నా రులు సైనికుల, భారత మాత వేష ధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశభక్తి పాటలకు పలువురు ప్రముఖులు స్టెప్పులు వేశారు. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ తో ప్రపం చానికి మన సైనిక సత్తా చాటామన్నారు. త్రివిధ దళాలు చేసిన పోరాటం అమోఘం అన్నారు. పాకిస్తాన్ లోకి దూసుకెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలు




మట్టుబెట్టి, 100 మంది ఉగ్రవాదులను చంపేశారంటే మన సైనికులకు సెల్యూట్ కొట్టాల్సిందేనన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ఇద్దరు మహిళలు నాయకత్వం వహించడం వారి సారథ్యంలో పాకిస్తాన్ గజగజలా డించారన్నారు. యుద్ధంలో అమరులైన వీర జవాన్లను స్మరించుకుంటూ నివాళు లర్పించారు. తిరంగా యాత్రకు పెద్ద మొత్తంలో ప్రజలు తరలివచ్చినం దుకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. దేశ సమగ్రతను చాటి చెప్పేందుకు యాత్రలో అందరు పాల్గొనడం గర్వకారణం అన్నారు.




# ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి

**తలమడుగు, మే 20 (ప్రభాత సమాచారం)**
తలమడుగు మండలంలోని పల్లి(కే) గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గా యాలు అయ్యాయి. ఎస్సై రాధిక తెలిపిన వివరాల ప్ర కారం... కొలంగూడకి చెందిన సిడాం సురేష్(22) వ్యవసాయ పొలంకు ట్రాక్టర్ పై వెళ్తుండగా ప్రమా దవశత్తు ట్రాక్టర్ పైన పడడంతో సురేష్ అక్కడికక్కడే మృతి చెందారన్నారు. మరోవ్యక్తి ప్రణీత్ కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం అదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# కుభీర్ ప్రభుత్వ హెడ్మాస్టర్ మృతి

**కుభీర్, మే 20 (ప్రభాత సమాచారం)**
కుబీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ జంగిలి సాయన్న మంగళవారం గుండెపోటుతో మృతి చెం దాడు. సాయన్న కుబీర్ గ్రామ వాసి. ఇదే పాఠశాలలో 10వ వరకు విద్యాభ్యాసం చేశాడు. ఇక్కడే ఉపాధ్యా యుడిగా విధులు నిర్వహిస్తూ, ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయుడిగా ప్రమోషన్ పొందాడు. గుండె పో టుతో మృతి చెందడంతో స్థానికులు, తోటి స్నేహి తులు, పోషకులు, ఉన్నత పాఠశా లలో చదువుతున్న విద్యార్థులు విషాదంలో మునిగిపోయారు. మిత్ర మం డలి సభ్యులు కుటుంబానికి సంతాపాన్ని తెలిపారు.

# వడదెబ్బతో యువకుడు మృతి



**బోథ్, మే 20 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండల కేంద్రంలో షేక్ అమన్(18) అనే యువ కుడు వడదెబ్బతో మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది. స్థానిక న్యూ కాలనీకి చెందిన షేక్ అమన్ వేసవి సెలవుల కారణంగా కొన్ని రోజులుగా ఎండలో క్రికెట్ ఆడుతున్నాడు. ఇదే క్రమంలో మంగళవారం క్రికెట్ మైదానంలో అస్వస్థత గురై తీవ్ర వాంతులు చేసుకోగా స్థానికులు బోథ్ అస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వడదెబ్బ వల్ల యువ కుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## సంస్థాగత ఎన్నికల ప్రక్రియకు

# దరఖాస్తుల స్వీకరణ

**మందమర్రి, మే 20 (ప్రభాత సమాచారం)**
మందమర్రిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మందమర్రి బ్లాక్ కు సంబం ధించి సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మందమర్రి మండలంలోని వార్డు నుంచి గ్రామ ,పట్టణ, మండల అధ్యక్ష స్థానాల కోసం పోటీ పడే వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్ర మం నిర్వహించారు. ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, పీసీసీ సెక్రటరీ రాంభూపాల్ ము ఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ పార్టీ కోసం కష్ట పడి పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుం దన్నా. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్, ఐఎన్టీయూసీ నాయకుడు రాంబాబు, పీసీసీ సభ్యులు రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర్, రమేశ్, సంతోష్, ఇసాక్, భూమయ్య మంద మర్రి, రామకృష్ణాపూర్ నాయకులు పాల్గొన్నారు.

# బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే చర్యలు

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, మే 20 (ప్రభాత సమాచారం)**
రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను డీలర్లు అందుబాటులో ఉంచాలని, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. నేషనల్ ఫర్టిలైజర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు కలెక్టరేట్లో ఎరువులు, విత్తనాల విక్రయాలు, వివరాల నమోదుపై మంగళవారం ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అనంతరం వారికి ఈపీవోఎస్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ దుకాణం వద్ద ఎరువులు, విత్తనాల లభ్యత స్టాక్ వివరాలు ప్రదర్శించడంతో పాటు టాస్క్ ఫోర్స్ సభ్యుల వివరాలు రైతులకు తెలిపేలా ఏర్పాటు చేయాల న్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర స్వామి, ఇచ్చోడ ఏడీఏ రాంకిషన్, సాంకేతిక వ్యవసాయా ధికారి విశ్వామిత్ర,తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, మే 20 (ప్రభాత సమాచారం)**
యువత చెడు మార్గంలో పయనించకుండా ఆధ్యాత్మిక మా ర్గంలో నడుస్తూ భగవంతుడి సన్నిధిలో గడపాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని బంగారుగూడలో నిర్వహించిన హనుమాన్ పల్లకి శోభా యాత్రలో శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠాధిపతి శ్రీ యోగా నంద సరస్వతి స్వామితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు, హనుమాన్ దీక్ష దారుడు భక్తి శ్రద్ధలతో హనుమా న్ పల్లకి సేవ కొనసాగింది. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే భక్తులతో కలిసి పల్లకిని మోస్తూ పల్లకి సేవ లు తరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆం జనేయ స్వామి కృపతో ప్రజలంతా సుభిక్షం గా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, కృష్ణ, శ్రీనివాస్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.





# రైతుల ఆత్మహత్యలపై పట్టింపేదీ..?

## మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్, మే 20 (ప్రభాత సమాచారం)**
రైతుల ఆత్మహత్యలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. సాత్నాల మండ లం సుందరిగి గ్రామానికి చెందిన కొప్పుల లచ్చన్న అనే రైతు ఇటీవల ఆత్మహత్య చేసుకోగా, బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి మంగళవారం పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం జోగు రామన్న అన్న మాట్లాడుతూ.. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యం కోల్పోకుండా ఆత్మ స్థైర్యంతో ఉండాలని సూచించారు. అప్పుల బాధతో తీవ్ర మనస్తాపానికి గురై రైతు ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తో రైతుల కుటుంబాలలో తీవ్ర సంక్షోభం ఏర్పడి, రైతు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవన్న, మాజీ సర్పంచ్ నర్సింగ్, పోచ్చన్న, కిష్టన్న, సంతోష్, పోతన్న, కుమ్రా రాజు, ఉగ్గే విట్టల్ తదితరులు ఉన్నారు.

# స్క్రాప్ దుకాణంలో అగ్ని ప్రమాదం

**నిర్మల్, మే 20 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ లోగల ఇండస్ట్రియల్ ఏరియాలోని స్క్రాప్ షాప్‌లో షార్ట్ షార్ట్‌సార్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పట్టణానికి చెందిన షేక్ ఫాజిల్ స్థానిక సోఫీనగర్ స్క్రాప్ దుకాణం నడుపుతున్నాడు. మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో దుకాణం నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన వాచ్‌మెన్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో 7లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం.

# కేసుల పరిష్కారానికి చొరవ చూపాలి : ఎస్పీ జానకీ షర్మిల



**నిర్మల్, మే 20 (ప్రభాత సమాచారం)**
న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌లో మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ జానకీ షర్మిల పోలీసు అధికారులను సూచించారు మంగళవారం ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయా పోలీస్ స్టేషన్ ఎస్ఐలతో లోక్ అదాలత్ కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఏఎస్పీ ఉపేందర్ రెడ్డితో కలిసి ఎస్పీ మాట్లాడారు జూన్ 14న నిర్వహించే లోక్ అదాలత్ గురించి మాట్లాడారు. గ్రామ స్థాయిలో కమ్యూనిటీ మధ్య ర్తిత్వం అనే కొత్త కార్యక్రమంపై చర్చ జరిగిం ది. సమావేశంలో, మధ్యస్థులుగా ఎంపిక య్యే వారు సమాజానికి సేవ చేసిన, మంచి పేరు గల, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న వ్యక్తులు కావాలనేది ముఖ్య ఉద్దేశ్యం. వీరిలో రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సామా జిక కార్యకర్తలు, గ్రామ పెద్దలు వంటి వారు ఉండవచ్చు. ప్రజలను న్యాయ పరిష్కార ప్ర క్రియలో భాగం చేయడం ద్వారా, గ్రామాల్లో శాంతియుత, సమగ్ర వాతావరణం ఏర్పడు తుంది. జూన్ 14న జరుగబోవు జాతీయ లోక్ అదాలత్ దృష్టిలో ఉంచుకుని , ఇప్పటి వరకు లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, అవినాష్ కుమార్, రాజేష్ మీన, ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 6,7,8 తేదీల్లో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీ టోర్నమెంట్

**ఆదిలాబాద్, మే 20 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జూన్ 6,7,8 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని జిల్లా ఒలంపి క్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్ రెడ్డి కోరారు. ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో హాకీ టోర్నమెంట్ నిర్వహణ తీరుపై సమీక్ష సమా వేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్‌కు రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి 10 జిల్లాల నుండి హాకీ క్రీడకారుల టీమ్‌లు హాజరు కానున్నాయని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే టోర్నమెంట్‌లో క్రీడాకారులకు అన్ని వస తులు ఏర్పాటుతో పాటు టోర్నమెంట్‌ను విజయవం తం చేసేందుకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించి, తీర్మానం చేయడం జరిగిందన్నారు. అధికారులు, క్రీడా అభిమానులు, పట్టణ ప్రజలు సహకరించి టోర్నమెంట్ విజయవంతం చేసేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, పలువురు హాకీ కోచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.








# మీ భూములు భద్రం

- భూభారతి ప్రజలకు అంకితం ■ పేద ప్రజలకు అండగా భూ భారతి
- భూ సమస్యల పరిష్కారానికి చర్యలు ■ భూభారతి చట్టం దేశానికే ఆదర్శం
- ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు
- మేధావులతో విస్తృతంగా చర్చించిన తర్వాతనే భూభారతిని తెచ్చాం..
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు ■ చిత్తశుద్ధితో అమలు చేయాలి
- తప్పుచేస్తే వదిలే సమస్యే లేదు ■ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**మంచిర్యాల, మే 20 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ ఓఆర్ చట్టం- 2025 ప్రజలకు అంకితం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం భూభారతి చట్టంలో భాగంగా పైలట్ మండలంగా ఎంపిక చేసిన జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు గడ్డం వినోద్, గడ్డం వివేకానంద లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజల అవసరాలను తీర్చి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల అభిప్రాయం మేరకు దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలలో అధికారులు భూ సమస్యల పరిష్కారం పై అధ్యయనం చేసి, రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి భూభారతి నూతన ఆర్ఓ ఆర్ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం అయిన తర్వాత ప్రజల అభిప్రాయం సేకరించి, చట్టంలోని చిన్నచిన్న తప్పులను సవరించి ఏప్రిల్ 14వ తేదీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి రోజున ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం భూభారత్ చట్టాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతలో రాష్ట్రంలోని 4 జిల్లాలలో 4 మండలాలను పైలట్ మండలాలుగా ఎంపిక చేసి, తదుపరి మిగిలిన 28 జిల్లాలలో పైలట్ మండలాలుగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఎంపిక చేసిన 4 పైలట్ మండలాలలో సమస్యలను జూన్ 2వ తేదీలోగా శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో పైలెట్ మండలంగా ఎంపికైన భీమారం మండలంలో 2 వేల 200 దరఖాస్తులు రాగా ఇందులో దాదాపు 1 వేయి 100 దరఖాస్తులు సాదాబైనమాకు సంబంధించి ఉన్నాయని తెలిపారు. కోర్టు సెలవుల అనంతరం సమస్యలు పరిష్కరించి సాదా బైనమా దరఖాస్తులను పూర్తి చేస్తామని తెలిపారు. ధరణి 2020లో సాదా బైనమాలకు సంబంధించి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కోర్టులకు వెళ్లవలసి వచ్చిందని, భూభారతి చట్టంలో ఈ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, రెవెన్యూ, అటవీ సంబంధిత భూములపై నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు శాఖల సంయుక్త సర్వే నిర్వహించి శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని, జిల్లాలో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న వారిలో అర్హులైన నిరుపేదలను గుర్తించాలని తెలిపారు. ధరణిలో సమస్యల పరిష్కారానికి అవకాశం లేకుండా ఉందని, భూ భారతి చట్టంలో మండల తహసిల్దార్, రాజస్వ మండల అధికారి, కలెక్టర్, సి.సి.ఎల్.ఎ. స్థాయిలలో సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. క్రింది స్థాయిలో సమస్య పరిష్కారంపై సంతృప్తి లేని పక్షంలో పై స్థాయిలో అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. రాబోయే రోజులలో రిజిస్ట్రేషన్ సమయంలో సరిహద్దులతో పాటు, సర్వే మ్యాప్ లతో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని, పట్టాదారు పాసుపుస్తకాలలో సైతం ఈ మ్యాప్ ను ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించి, పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా, ప్రజలు కోరుకునే చట్టంగా రూపొందించబడిందని తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి తహసిల్దార్ స్థాయి అధికారులు మండల పరిధిలో పర్యటించి గ్రామాలలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేదని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఉన్నట్లుగానే ప్రతి రైతుకు





భూధార్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రైతుకు భూధార్ ఖాతా నెంబర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. లావుని పట్టా, ఇనాం భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అన్యాక్రాంతానికి గురైన పేదల భూములను వెనక్కి తీసుకొని పేదలకు అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే, ఆ విషయం నిజమని తేలితే అట్టి అధికారిపై చర్యలు తీసుకుని అంశాన్ని కూడా చట్టంలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగిన ప్రజలకు పూర్తి భద్రత కల్పించే విధంగా చట్టాన్ని తయారు చేయడం జరిగిందని, అమలు చేసే బాధ్యత అధికారులదేనని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఎంతో మంది అధికారులు రైతు కుటుంబం నుండి వచ్చిన వారేనని, రైతుల కష్టాలను తొలగించేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు భూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ ప్రతిష్టను పెంపొందించేలా పనిచేయాలని తెలిపారు. నిరుపేదల కోసం నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరిగిందని, ఈ నెలాఖరులోగా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వచ్చే మూడున్నర సంవత్సరాల కాలంలో మొత్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, సన్న బియ్యం, రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా సుమారు 8 వేల కోట్ల రూపాయలతో ప్రతి నియోజకవర్గంలో 4 వేలమంది యువతకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా సౌర వికాసం పథకాన్ని ప్రారంభించి 12 వేల 500 ఓట్ల రూపాయలతో గిరిజనులకు బోర్, మోటార్, సౌర విద్యుత్ తో పాటు స్ప్రింక్లర్లను అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, రాష్ట్రంలోని ప్రతి గిరిజన ప్రాంతానికి వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.
















## షూటింగ్ లో రాశీ ఖన్నాకు గాయాలు..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రాశీ ఖన్నా షూటింగ్ లో గాయపడినట్లు తెలుస్తోంది. గాయాలకు సంబంధించిన ఫొటోలను తన ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. అయితే ఈ ఫొటోలకు రాశీ ఒక క్యాప్షన్ కూడా జోడించారు. ''కొన్ని పాత్రలు అడగవు.. డిమాండ్ చేస్తాయి. అప్పుడు మీ శ్వాస, మీ గాయాలను కూడా చేయకూడదు'' అని రాసుకొచ్చారు. దీంతో రాశీ.. యాక్షన్ సన్నివేశాలు చేస్తుండగా గాయపడినట్లు అనుకుంటున్నారు. ఈ ఫొటోల్లో రాశీ మొహానికి, చేతులకు గాయాలు కనిపించాయి. అలాగే ముక్కు నుంచి రక్తం కారుతోంది. ప్రస్తుతం రాశీ 'ఫర్జీ 2' షూటింగ్ లో పాల్గొంటోంది. 2023లో అమెజాన్ ప్రైమ్ రూపొందించిన ఈ సీరీస్ సీజన్ 1 సూపర్ సక్సెస్ అయ్యింది. ఇప్పుడు సీజన్ 2 కూడా ఇంట్రెస్టింగ్ గా రాబోతున్నట్లు తెలుస్తోంది. సీజన్ 2 రాశీ యాక్షన్ సన్నివేశాల్లో కనిపించబోతున్నట్లు ఫొటోలు చూస్తే అర్థమవుతోంది. ఇందులో విజయ్ సేతుపతి, షాహిద్ కపూర్, కాయ్ కాయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఫ్యామిలీ మెన్ సీరీస్ ఫేమ్ రాజ్ అండ్ డీకే , సీతా ఆర్ మీనన్, సుమన్ కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. దీంతో పాటు రాశీ తమిళ్ లో అఘాతియా, తెలుగులో నీరాజకోన దర్శకత్వంలో 'తెలుసు కదాప్రధాని ' చిత్రాలు చేస్తోంది. తెలుసు కదా చిత్రంలో రాశీతో పాటు కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి కూడా మరో ఫీమేల్ లీడ్ లో కనిపించనుంది. ఇదిలా ఉంటే రాశీ ఇటీవలే హిందీలో 'సబర్మతి రిపోర్ట్' సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. గోద్రా రైల్వే స్టేషన్ 'సబర్మతి ఎక్స్ ప్రెస్' ఫైర్ యాక్సిడెంట్ ఘటన నేపథ్యంలో రూపొందించిన చిత్రాన్నిప్రధాని మోదీ సైతం ప్రశంసించారు.



## బ్లాక్ అండ్ వైట్‌లో అందంతో పిచ్చేక్కిస్తున్న డ్రాగన్ బ్యూటీ!

డ్రాగన్ మూవీతో కాయదు లోహర్ ఫ్యాన్స్‌కు క్రష్‌గా మారిపోయింది. ఈ సినిమా తర్వాత ఆమెకు ఆఫర్లు వెల్లువత్తాయి. అయితే కాయదు సోషల్ మీడియాలో తన ఫొటోలను షేర్ చేస్తుంటుంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్‌లో ఉండే ఫొటోలను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతున్నాయి.డ్రాగన్ మూవీతో కాయదు లోహర్ ఫ్యాన్స్‌కు క్రష్‌గా మారిపోయింది. ఈ సినిమా తర్వాత ఆమెకు ఆఫర్లు వెల్లువత్తాయి. కాయదు సోషల్ మీడియాలో తన ఫొటోలను షేర్ చేస్తుంటుంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్‌లో ఉండే ఫొటోలను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## రాధిక గ్యాప్ తీసుకుందా..

`డీజే టిల్లు` మూవీ తో రాధికగా కుర్రకారు గుండెల్లో ముద్ర వేసుకుంది నేహా శెట్టి. కర్ణాటకకు చెందిన ఈ వయ్యారి.. 2014లో మిస్ మంగళూరు టైటిల్ గెలుచుకుంది. 2015లో మిస్ సౌత్ ఇండియా రన్నరప్ గా నిలిచింది. దాంతో కన్నడ డైరెక్టర్ శశాంక్ 2016 లో `ముంగారు మాలే 2` మూవీతో నేహా శెట్టిని హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం చేశారు. ఈ సినిమా యావరేజ్ గా ఆడినప్పటికీ.. నేహా అందం, అభినయానికి ప్రశంసలు దక్కాయి. 2018లో పూరి జగన్నాథ్ డైరెక్ట్ చేసిన `మెహబూబా` మూవీ తో నేహా శెట్టి తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం అయింది. ఈ మూవీ ఫలితం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆ తర్వాత ఆరు నెలలు పాటు న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీలో యాక్టింగ్ కోర్స్ తీసుకున్న నేహా శెట్టి.. 2021లో `గల్లీ రౌడీ` మూవీతో హీరోయిన్ గా రీఎంట్రీ ఇచ్చింది. ఇందులో సందీప్ కిషన్ కు జోడిగా నటించి ఆకట్టుకుంది. అదే ఏడాది `మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్` చిత్రంలో మేఘూగా మెరిసిన నేహా.. 2022లో `డీజే టిల్లు`తో బ్రేక్ అందుకుంది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రంలో నేహా శెట్టి పోషించిన రాధిక పాత్రకు ఎంతటి రీచ్ వచ్చిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. డీజే టిల్లుతో రాధికగా గుర్తుండి పోయిన నేహా శెట్టి.. ఆ తర్వాత `బెదురులంక 2012`, `రూల్స్ రంజన్`, `టిల్లు స్క్వేర్` వంటి చిత్రాల్లో నటించింది. చివరిగా విశ్వక్ సేన్‌తో కలిసి `గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి` సినిమాతో పలకరించింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో ఆడలేదు. అయితే గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి వచ్చి ఏడాది కావొస్తున్నా నేహా శెట్టి నుంచి మరో సినిమా రాకపోవడం గమనార్హం. దాదాపు రెండేళ్ల క్రితం బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కు జోడిగా `టైసన్ నాయుడు` అనే సినిమాకు నేహా శెట్టి సంతకం చేసింది. `భీమ్లానాయక్` హేమ్ సాగర్ కే. చంద్ర ఈ సినిమాకు దర్శకుడు. ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రూల్స్ బ్యానర్ లో టైసన్ నాయుడు ప్రారంభమైంది.కానీ ఇంతవరకు షూటింగ్ పూర్తి కాలేదు. పడుతూ లేస్తూ అన్నట్టుగా చిత్రీకరణ జరుగుతుంది. గత ఏడాది నేపాల్ లో కొంత షూటింగ్ చేశారు. ఆ తర్వాత ఎటువంటి అప్డేట్ లేదు. అసలు ఈ చిత్రం ఉందా? ఆగిపోయిందా? అన్న విషయం కూడా తెలియని పరిస్థితి. ఇక గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి తర్వాత నేహా శెట్టి కొత్త ప్రాజెక్ట్‌లకు సైన్ చేసింది లేదు. మరి ఆఫర్లు లేక రాధికకు గ్యాప్ వచ్చిందా? లేక తనకు సెట్ అయ్యే కథలు రాక గ్యాప్ తీసుకుందా? అన్నది తెలియాల్సి ఉంది.

### చీఫ్ సెక్రటరీ కే.రామకృష్ణ రావును

# కలసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కే.రామకృష్ణ రావు ను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ఉన్నారు.

# వెన్నెల గద్దర్‌ని కలసిన ఎమ్మెల్యే

హైదరాబాద్లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, ప్రజా యుద్ధనౌక గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ గారిని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.







### గంజాయిని గుర్తిస్తే

# నిర్భయంగా తెలియజేయండి

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్, మే 20 (ప్రభాత సమాచారం)

నిర్మల్ జిల్లాలో గంజాయి నియంత్రణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని గంజాయి సంబంధించిన ఏ సమాచారం ఉన్న పోలీస్ శాఖకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. మంగళవారం దిల్వార్పూర్ మండలం గుండంపల్లి గ్రామంలో గంజాయిని సరఫరా చేస్తున్నట్టు గ్రామస్తుల నుంచి ఫోన్ రావడంతో వెంటనే అక్కడికి చేరుకొని అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారణ చేయడం జరుగుతుందన్నారు. గంజాయిని విక్రయించిన కొనుగోలు చేసిన చట్టరీత్య నేరమని ఆమె తెలిపారు. గంజాయి నేతలకు సమాచార కోసం 87126 59599 ఫోన్ నెంబర్ అందుబాటులో ఉందని అది పనిచేయని పక్షంలో 100 నంబర్ కాల్ చేయాలని సూచించారు.

# సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, మే 20 (ప్రభాత సమాచారం)

జిల్లాలో సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్లాస్టిక్ నిషేధంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని ప్లాస్టిక్ తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, ఇది మానవాళి ఆరోగ్యానికి మాత్రమే కాకుండా ఇతర జీవరాశులకు కూడా ముప్పుగా మారిందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని



నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళా స్వయం సహాయక సంఘాల సహకారంతో ఈ కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పంచాయతీ స్థాయిలో ప్లాస్టిక్ నిషేధానికి అనుగుణంగా తీర్మానాలు చేయాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వేరుగా సేకరించి సెగ్రిగేషన్ చేయాలని, కలెక్టరేట్‌లో ఇప్పటికే స్టీల్ నీళ్ల సీసాలను వినియోగంలోకి తీసుకొచ్చామని వివరించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల తయారీ, విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘించిన వారికి జరిమానాలు, వ్యాపార లైసెన్సులను రద్దు చేయడం సహా చట్టపరమైన చర్యలకు వెనుకాడరాదని అధికారులను హెచ్చరించారు. ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్న సంస్థలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామ సభలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం పెంచాలని అన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్, పేపర్ సంచుల తయారీ కేంద్రాలను మహిళా సంఘాలచే ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, జడ్పి సి ఈ ఓ గోవింద్, డిఆర్‌డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, జగదీశ్వర్ గౌడ్, రాజేష్ కుమార్, ఎంపీడివోలు, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# టైగర్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తాం



### ఎఫ్‌ఏపీటీ శాంతారామ్ - సమన్వయంతో సమగ్ర దర్యాప్తు
### పులి చర్మం, గోర్లు, దవడలు స్వాధీనం
### ప్రస్తుతం ఎన్ని పులులు ఉన్నాయో.. చెప్పలేం

కాగజ్‌నగర్, మే 20 (ప్రభాత సమాచారం)

పులుల కదలికలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసేందుకు ప్రత్యేకంగా సెల్ ఏర్పాటు చేస్తామని ఎఫ్‌ఏపీటీ శాంతారామ్ అన్నారు. వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చి ఏడు ఏళ్ల ఆడపులిని హతమార్చిన విషయం తెలిసిందే. మంగళవారం కాగజ్‌నగర్ ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంలో జిల్లా ఆటవిశాఖ అధికారి నీరజ్ కుమార్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. జిల్లాలోని ఈనెల 17న పెంచికల్‌పెట్ మండలం ఎల్లూరు అటవీ ప్రాంతంలో ఆడపులి కళేబరం అవశేషాలు స్వాధీ నం చేసుకున్నట్లు వివరించారు. ఈ విషయంపై బెల్లంపల్లి, కాగజ్‌నగర్ అటవీశాఖ అధికారులతో పాటు సంబంధిత అధికారుల సమన్వయంతో సమగ్ర దర్యాప్తు చేసి నిందితులను గుర్తించడం జరిగిందని వివరించారు. దహెగాం చిన్నరాస్‌పల్లి గ్రామానికి చెందిన శేఖర్ ఇంటి ఆవరణలో బాక్సులో పులి ఆవేశాలు లభించాయని తెలిపారు. పులిచర్మం, గోర్లు, దవడతో పాటు పలు ఆవేశాలను నిందితుల సమక్షంలో వెలికి తీసిన ట్లు తెలిపారు. మృతి చెందిన ఆడపులిని ఈనెల 13న బెజ్జూర్ మండల అటవీ ప్రాం తంలో గుర్తించినట్లు తెలిపారు. బెజ్జూర్ ఫారెస్ట్ నుండి పెంచికల్పేట్ ఫారెస్ట్ చేరుకున్న పులి వేటగాళ్ల ఉచ్చులో ఈనెల 14న బలైందన్నారు. అటవీ ప్రాంతానికి సమీపంలో ప్రధాన విద్యుత్ తీగలు ఉండడంతోనే వేటగాళ్లు సులువుగా విద్యుత్ తీగలు అమర్చి పులిని వేటాడినట్లు స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో టైగర్ మానిటరింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. తద్వారా ఎప్ప టికప్పుడు పులుల సమాచారం తెలుసుకోవడం జరుగుతుందన్నారు. నిందితుల నుండి పులి అవశేషాలతో పాటు వేటకు ఉపయోగించిన విద్యుత్ తీగ, ద్విచక్ర వాహనం, కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నలుగురు నిందితులను విచారిస్తున్నామని, నిందితులతో మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన స్మగ్లర్లతో ఏమైనా సంబంధాలు ఉన్నాయన్న కోణంలో విచారణ జరుగుతుందన్నారు. వైల్ లైఫ్ క్రైం సిఐ జయప్రకాష్, ఎఫ్ఆర్వో అనీల్, పశు వైద్యాధికారి రాకేశ్, సిబ్బంది పాల్గొన్నారు.